క్లుప్తంగా

ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



సాయిలుకు నియామక పత్రం అందజేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, జీవన్‌రెడ్డి

యాదగిరిగుట్ట: గుట్ట ఆటో యూనియన్ నూతన కమిటీని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సమక్షంలో ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు సుడుగు జీవన్‌రెడ్డి గురువారం ప్రకటించారు. అధ్యక్షుడిగా గుండు సాయిలుగౌడ్, ఉపాధ్యక్షుడిగా గడ్డమీది దేవేందర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా గుండు సంతోష్ గౌడ్, ఆర్గనైజర్‌గా గౌరక నవీన్ ముదిరాజ్, కార్యదర్శిగా నాగరాజు, కోశాధికారిగా బాకీ మొగులయ్య, సహాయ కార్యదర్శిగా శ్రీహరి, గౌరవ సలహాదారుడిగా తుమ్మల ఇస్తారిని ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గానికి విప్ అయిలయ్య, సుడుగు జీవన్‌రెడ్డి నియామక పత్రాన్ని అందజేసి, సన్మానించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు నర్సింహగౌడ్ ఉన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఫ్లెక్సీ దహనం



ఫ్లెక్సీని దహనం చేస్తున్న నాయకులు

ఆలేరురూరల్ : కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు, ఎంపీ రాహుల్ గాంధీపై ఢిల్లీ బీజేపీ ఎమ్మెల్యే తస్వీందర్‌సింగ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా గురువారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్‌షా, ఎమ్మెల్యే తస్వీందర్‌సింగ్ ఫ్లెక్సీని దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎం.ఎ.ఎజాజ్, సాగర్‌రెడ్డి, విజయ్‌కుమార్, ఎగ్గిడి శ్రీశైలం, నీలం వెంకటస్వామి, సత్యం, ఉప్పలయ్య, ముదిగొండ శ్రీకాంత్, జట్ట సిద్దులు, ఆలేటి అనీల్, లోకేష్, బుగ్గ నవీన్, భాస్కర్, అజయ్, నవీన్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణగిరి ఆలయంలో తిరుప్పావడ సేవ

భువనగిరి : పట్టణంలోని స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ వారికి గురువారం తిరుప్పావడ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 450కిలోల అన్న ప్రసాదాన్ని, లడ్డూ,వడ, పులిహోర వంటి పిండివంటలను కలిపి స్వామి వారికి నివేదన చేశారు. అంతకు ముందు ఉదయం స్వామి వారికి సుప్రభాత సేవ, తోమాల సేవ, సహస్ర నామార్చన, నిత్య కల్యాణం కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు.

నిధులు విడుదల చేయాలని వినతి

బొమ్మలరామారం : గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని పంచాయతీ కార్యదర్శులు గురువారం ఎంపీడీఓ రాజా త్రివిక్రమ్‌కు వినతి అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రామానుజా రెడ్డి,గణేష్,రమణ, భాను,శ్రీనివాస్, ప్రేమ్, మానస, లక్ష్మీ ప్రసన్న, రాంబాబు, వెంకట్‌రెడ్డి, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

వార్డెన్‌కు నేషనల్ ఎక్సలెన్స్ అవార్డు



అవార్డు అందుకుంటున్న రాజాలుబాయి

రామన్నపేట, మోత్కూరు : మోత్కూరు ఎస్సీ బాలికల వసతి గృహం సంక్షేమ అధికారిణిగా పని చేస్తున్న రాజాలుబాయి గురువారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా నేషనల్ ఎక్సలెన్స్ బెస్ట్ అవార్డు అందుకున్నారు. దళిత, బడుగు, బలహీన వర్గాల విద్యార్థినుల అభ్యున్నతికి,సామాజిక విద్యా సేవా రంగాల్లో విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు దక్కినట్లు రాజాలుబాయి తెలిపారు. షీల్డుతో పాటు ప్రశంసాపత్రం అందజేశారని ఆమె పేర్కొన్నారు.

చిన్నారులకు వైద్య పరీక్షలు



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ యామిని

భువనగిరి రూరల్ : మండలంలోని నందనం సబ్ సెంటర్ పరిధిలో గల నాగిరెడ్డిపల్లి, ఎర్రంబెల్లి గ్రామాల్లోని చిన్నారులకు బొల్లెపల్లి వైద్యాధికారిణి యామిని శృతి ఆధ్వర్యంలో గురువారం వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో పల్లె దవాఖానా డాక్టర్ తులసి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రమాదేవి, ఏఎన్‌ఎంలు హరిదేవి, శోభ, సుమతి పాల్గొన్నారు.

పెట్రోల్ బంకుల్లో సౌకర్యాలేవీ?

- అలంకారప్రాయంగా మారిన గాలి నింపే యంత్రాలు
- తాగునీటి వసతి కూడా ఏర్పాటు చేయని నిర్వాహకులు

రాజాపేట: పెట్రోల్ బంకుల్లో వినియోగదారులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో నిర్వాహకులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. తాగునీరు, టాయిలెట్స్, గాలి నింపే యంత్రాలు వంటి సౌకర్యాలు వినియోగదారులకు కల్పించాలన్న ప్రభుత్వ నిబంధలను యాజమాన్యాలు పాటించడం లేదు.

తనిఖీలు చేయని అధికారులు

రాజాపేట మండల పరిధిలో ఐదు పెట్రోల్ బంకులు ఉన్నాయి. ప్రతి పెట్రోల్ బంక్‌లో వినియోగదారుల కోసం టాయిలెట్స్, గాలి నింపే యంత్రాలు, తాగునీరు వంటి సౌకర్యాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. ఇందుకోసం వినియోగదారుల



రాజాపేటలోని ఓ పెట్రోల్ బంకులో పనిచేయని గాలి నింపే యంత్రం

నుంచి ప్రతి లీటరుపై కొంత రుసుము వసూలు చేస్తారు. కొన్ని పెట్రోల్ బంకుల్లో గాలి నింపే యంత్రాలు అలంకార ప్రాయంగా మారాయి. టాయిలెట్స్ అధ్వానంగా ఉన్నాయి. తాగునీటి వసతి కూడా అందుబాటులో ఉంచడం లేదు. పర్యవేక్షించాల్సిన అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పెట్రోల్ బంకుల్లో వినియోగదారులకు కనీస సౌకర్యాలు కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సౌకర్యాలు కల్పించడం లేదు



పెట్రోల్ బంకుల్లో కనీస సౌకర్యాలేవీ కల్పించడం లేదు. టాయిలెట్స్, తాగునీరు, గాలి నింపే యంత్రాలు అందుబాటులో ఉంచడం లేదు. అధికారులు పర్యవేక్షించి వినియోగదారుల కోసం పెట్రోల్ బంకుల్లో కనీస సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలి.

– ఉప్పరి నరేష్, కొండ్రెడ్డిచెర్వు

ఓటరు జాబితాపై అభ్యంతరాలు తెలపాలి

సాక్షి, నెట్‌వర్క్ : ముసాయిదా ఓటరు జాబితాపై అభ్యంతరాలుంటే ఈనెల 21లోపు లిఖితపూర్వకంగా అందజేయాలని ఎంపీడీఓలు కోరారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లోని మండల పరిషత్ కార్యాలయాల్లో గురువారం ముసాయిదా ఓటరు జాబితాపై అఖిలపక్ష రాజకీయపార్టీల నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ నెల 13న గ్రామ పంచాయతీలలోని నోటీస్‌బోర్డుపై ఫొటోతో కూడిన ఓటరు జాబితాను ప్రచురించామని తెలిపారు. ఆ జాబితాలో ఒకే కుటుంబంలోని సభ్యులు వేర్వేరు వార్డుల్లో ఉన్నా, లేదా తప్పులు దొర్లినా, ఇంకేమైనా సవరణలు చేయాల్సి ఉన్నా లిఖితపూర్వకంగా ఎంపీడీఓల కార్యాలయంలో తెలియజేయాలని కోరారు. అభ్యంతరాలు స్వీకరించి, వాటిని ఉన్నతాధికారులకు పంపిస్తామని తెలిపారు. ఈ నెల 28న తుది ఓటరు జాబితాను ప్రచురిస్తారని చెప్పారు. ఒక కుటుంబానికి చెందిన సభ్యులంతా అదే వార్డులో ఉండేటట్లు చూడాలని అఖిలపక్ష నాయకులు అధికారులను కోరారు. ఆయా సమావేశంలో అఖిల పక్ష నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పోచంపల్లి ఎంపీడీఓ భాస్కర్

ఉత్తమ క్రీడాకారుల గుర్తింపునకు దోహదం

ఆత్మకూరు(ఎం): గ్రామీణ క్రీడలు ఉత్తమ క్రీడాకారుల గుర్తింపునకు దోహదం చేస్తాయని ఆత్మకూరు(ఎం) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జీహెచ్‌ఎం కొత్త మహదేవరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన మండల స్థాయి స్కూల్ గేమ్స్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు జెట్ట రవీందర్, రామంజని, ఇందిరప్రియ, అమరేందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థులకు పరుపులు పంపిణీ

మోటకొండూర్: మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలోని విద్యార్థులకు బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం ఉచితంగా పరుపులను అందించారు. ఈ సందర్భంగా ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పచ్చిమట్ల మదార్ గౌడ్ పాల్గొని విద్యార్థులకు 50 పరుపులను బహూకరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ తండ పాండురంగయ్య గౌడ్, మాజీ జెడ్పీటీసీ సభ్యులు గంగపురం మల్లేష్, మాజీ ఎంపీటీసీ రామకృష్ణ, కురుమ సంఘం అధ్యక్షులు బాల్ద సిద్దులు, భూమండ్ల అశోక్, సంగు శేఖర్‌రెడ్డి, బుగ్గ మహేష్, బుగ్గ కొమురయ్య ఉన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్ షిప్ పరీక్షలు రాయబోతున్న 8వ తరగతి విద్యార్థులకు గురువారం అనంతుల పాండురంగారెడ్డి ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీసరి తిరుమలరెడ్డి, బాల్ద నర్సింహులు, ఆలేటి నాగరాజు, ప్రధానోపాధ్యాయులు రాజగోపాల్, రెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆచంట భాగ్యశ్రీ, అండాలు, మంచాల భవాని, విశ్వరూపం ఉన్నారు.



విద్యార్థులకు పరుపులు అందిస్తున్న నాయకులు

జాతీయ స్థాయిలో రాణించాలి

రాజాపేట: జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి బాలకృష్ణ విద్యార్థులకు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) ద్వారా మండల స్థాయి క్రీడాపోటీలను ప్రారంభించారు. ఖో–ఖో, కబడ్డీల్లో అండర్ 14 విభాగంలో రాజాపేట బాలుర ఉన్నత పాఠశాల, ద్వితీయ దూదివెంకటాపురం ఉన్నత పాఠశాలలు, కబడ్డీ అండర్ 17 విభాగంలో ప్రథమ రాజాపేట బాలుర, ద్వితీయ దూదివెంకటాపురం ఉన్నత పాఠశాలు గెలుపొందాయి. కార్యక్రమంలో నాయకులు గౌటె లక్ష్మణ్ ఎంఈఓ జే కృష్ణ, ఎస్‌జీఎఫ్ మండల కార్యదర్శి పీ మధు, పీఈటీలు కృష్ణమూర్తి, వెంకటేశ్వర్లు, సంపత్, శోభారాణి, వరలక్ష్మి, ప్రభ, ఆశాబేగం, నరేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం

గుండాల : మోత్కూరులో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి జూడో గేమ్స్‌లో 3వ స్థానంలో నిలిచిన సీతారాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కేమిడి సిరిచందన, అక్షిత, సాత్వికలను గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజ సన్మానించారు. పీఈటీ లావణ్యను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఐతరాజు గిరివర్ధన్, వెంకట్‌రాంరెడ్డి, వెంకటేష్, సుధారాణి, శోభారాణి, ఖాసిమ్ తదితరులున్నారు.



విద్యార్థులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

బీఆర్‌ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

సాక్షి, నెట్‌వర్క్: రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుతో ప్రజాభవన్ ముట్టడికి వెళ్తున్న ఆ పార్టీ నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లాలోని అన్ని మండలాల్లో పోలీసులు బీఆర్‌ఎస్ నాయకులను ముందస్తుగా అదుపులోకి తీసుకుని ఆయా పోలీస్‌స్టేషన్లకు తరలించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం రుణమాఫీ చేయాలని అడిగితే అక్రమంగా అరెస్టులు చేసి కేసులు పెట్టిసున్నారని నాయకులు విమర్శించారు.అనంతరం అరెస్ట్ చేసిన నాయకులను సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.



యాదగిరిగుట్ట పోలీస్‌స్టేషన్‌లో నాయకులు

జూడో పోటీలకు ఎంపిక

బీబీనగర్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇటీవల మోత్కూరులో నిర్వహించిన ఉమ్మడి జిల్లా జూడో పోటీల్లో మండలంలోని సాయి మెహితా హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు సౌమ్య, మనిదీప్, కౌశిక్, సాయి వైభవ్, హేమంతు ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరు త్వరలో వరంగల్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు కోచ్ ఫర్వేజ్ తెలిపారు.

కొనసాగుతున్న వినాయక పూజలు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని పలు కాలనీల్లో వినాయక ఉత్సవాలు కొనసాగుతున్నాయి. అందులో భాగంగా గురువారం 13వ రోజు పూజలు నిర్వహించారు. పలు మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. స్థానిక రాంనగర్‌కాలనీలోని వినాయకుడి వద్ద అన్నదాన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ శ్వేతప్రియాంక–సుధీర్ దంపతులు ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం, మంచికంటి భాస్కర్‌గుప్త, శివగోని వెంకటేశం, తాడూరి పరమేష్, చెరుకు రాఖేష్, వర్కాల కుమార్ పాల్గొన్నారు.

రామన్నపేట : మండలకేంద్రంలోని మేరువాడలో ఏర్పాటు చేసిన గణనాథుడి నిమజ్జన వేడుకలు గురువారం జరిగాయి. చివరి రోజున మఠం శశిధర్ పంతులు ఆధ్వర్యంలో చెన్నకేశవ ఆలయచైర్మెన్ లవనం ఉపేందర్ పూజలు నిర్వహించారు.



చౌటుప్పల్ : అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

రూ 91వేలు పలికిన గణేషుని లడ్డూ


మండల కేంద్రంలోని కుర్మవాడలో ఏర్పాటు చేసిన గణనాథుడి నిమజ్జన వేడుకలు బుధవారం రాత్రి జరిగాయి. ఈ సందర్భంగా లడ్డూ వేలంపాటను నిర్వహించారు. బీజేపీ సీనియర్ నాయకుడు సిందం లింగయ్య అత్యధికంగా రూ 91, 116ల పాట పాడి లడ్డూ దక్కించుకున్నాడు.

నిరుపేద కుటుంబానికి ఆర్థిక చేయూత

మోత్కూరు : మోత్కూరు పట్టణ కేంద్రానికి చెందిన కుర్రె రాధమ్మ కొంతకాలం క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె కొడుకు వెంకటేష్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న మన మోత్కూరు వాట్సాప్ గ్రూపు దాతలు సమకూర్చిన రూ.60 వేల చెక్కును గురువారం బాధితుడికి అందజేశారు. కార్యక్రమంలో వాట్సాప్ గ్రూపు సభ్యులు దబ్బేటి సోంబాబు, కారుపోతుల వెంకన్న, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, కోమటి మత్స్యగిరి, బద్దం నాగార్జున్‌రెడ్డి, పోచం భిక్షపతి, జగన్, ఎం.డి.సమీర్, జంగ నర్సయ్య, మూల నర్సింహ, బందెల రవి, సోమలింగాచారి, వల్లందాస్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం

బొమ్మలరామారం: మండలంలోని మర్యాల గ్రామానికి చెందిన గంజి మురళి ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. మురళికి భార్య, కూతురు, కొడుకు ఉన్నారు. అకాల మరణంతో శోక సంద్రంలో ఉన్న మురళి కుటుంబాన్ని ఆదుకునేందుకు అతడి స్నేహితులు ముందుకువచ్చారు. రూ.80 వేలను గురువారం బాధిత కుటుంబానికి అందజేశారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పాండాల శేఖర్‌గౌడ్, బీర సత్యనారాయణ, ఫక్కీరు శశిధర్ రెడ్డి, ప్యారారం రాములు, సిలువేరు శ్రీనివాస్, బండ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



మోత్కూరు : చెక్కు అందజేస్తున్న సభ్యులు

భూదాన్‌పోచంపల్లి: పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు దేవరకొండ శాఖలోని ఏటీఎం సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న గడ్డం యాదయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం అర్బన్ బ్యాంకు చైర్మన్ తడక రమేశ్, వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్, సీఈఓ సీత శ్రీనివాస్, పాలకవర్గం, ఆయా బ్రాంచుల మేనేజర్లు, సిబ్బంది కలిసి విరాళాలు వేసుకొని జమచేసిన రూ.77వేల విలువైన ఫిక్స్‌డ్ డిపాజిట్‌ను మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.

చెత్త రహిత పట్టణంగా మార్చాలి

భువనగిరిటౌన్: భువనగిరిని చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డి కోరారు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం గురువారం పట్టణంలోని పలు విద్యా సంస్థల్లో నిర్వహించారు. స్వచ్ఛతపై విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాదరావు, మున్సిపల్ హెల్త్ అసిసెట్ రజిత పాల్గొన్నారు.

'మహాలక్ష్మి' మహిళలకు చేయూత

భువనగిరి రూరల్ : కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన మహాలక్ష్మి పథకం మహిళలకు ఎంతో చేయూత నిస్తుందని ఎన్‌ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సురుపంగ చందు అన్నారు. గురువారం మండలంలోని రాంచంద్రాపురం గ్రామంలో మహాలక్ష్మి పథకానికి అర్హులైన వారికి సబ్సిడీ పత్రాలు అందించారు. కార్యక్రమంలో పెంటయ్య, భువనగిరి ఉపేందర్ గౌడ్, దొమ్మాటి ఉదయ్, కంసాని కష్ణ, కొండోజు మురళి పాల్గొన్నారు.

పుస్తకాలు బహూకరణ

వలిగొండ : మండలం కేంద్రంలోని శాఖా గ్రంథాలయానికి మండలంలోని కేర్చిపల్లికి చెందిన గణేష్ యూత్ ఆధ్వర్యంలో చిన్నం వెంకటేష్ సౌజన్యంతో గురువారం రూ.10వేల విలువ గల పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో సభ్యులు కొల అశోక్, జువగని కృష్ణ, కొల మల్లేష్, జువగాని రవి, శ్రీకాంత్ సాయి పాల్గొన్నారు.

కనీస వేతనాలు ఇవ్వాలని సమ్మె

భువనగిరిటౌన్ : ఆరోగ్య మిత్రలకు కనీస వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆరోగ్య మిత్రల సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్ర వ్యాపితంగా చేపట్టిన సమ్మెలో భాగంగా మొదటి రోజు గురువారం కలెక్టరేట్ ఎదుట జిల్లా ఆరోగ్య మిత్రలు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలోఆయన పాల్గొని ఆరోగ్య మిత్రలకు మద్దతు తెలి పారు. కార్యక్రమంలో ఆరోగ్య మిత్రల యూనియన్ జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు మీసాల మహేష్, మొగులుగాని కాటమయ్య, సబిత, మహేందర్, బాలయ్య, సుమ, ఇందిరమ్మ , జ్యోతి ,శ్రీను ,జ్యోతి,శారద, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

కఠినంగా శిక్షించాలి

భువనగిరి రూరల్ : మండలంలోని చందుపట్ల గ్రామంలో మానసిక దివ్యాంగురాలిపై లైంగిక దాడి చేసిన వ్యక్తిని అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని ఎన్‌పీఆర్‌డీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు

మౌలిక వసతుల కల్పనకు కృషి

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

వలిగొండ : నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం వలిగొండ మండల కేంద్రంలోని వివిధ వార్డుల్లో కలియ తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తానని చెప్పారు. ఈ ప్రాంత రైతులకు సాగు నీటి కాల్వల అభివృద్ధికి నిధులు మంజూరు చేయించానని ఆయన తెలిపారు.

ఆకస్మిక తనిఖీ

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేసారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన ఖాళీ స్థలం కబ్జాకు గురి కాకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. త్వరలోనే 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిని అభివృద్ధి పరుస్తానని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు నూతి రమేష్, పాశం సత్తిరెడ్డి, కుంభం విద్యాసాగర్రెడ్డి, బడుగు సత్యనారాయణ, బోళ్ల శ్రీనివాస్, బెలిద నాగేశ్వర్, సామ రాంరెడ్డి, నరేష్ రెడ్డి, ఉద్దగిరి భాస్కర్, కనకాల కిష్టయ్య, కుందారపు కొమురయ్య, పల్లెర్ల రాజు, పల్లెర్ల సుధాకర్, ఎంపీడీఓ జితేందర్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

వినాయక మండపంలో పూజలు

భువనగిరి రూరల్ : మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో స్నేహ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాన్ని గురువారం నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుక్క స్వామి, చింతల శంకర్, ఎలిమినేటి మల్లికార్జున్ రెడ్డి, బొక్క సురేందర్ రెడ్డి, క్యాసాని వెంకటేశ్, మదుసూదన్ రెడ్డి, శ్రీకాంత్ పాల్గొన్నారు.



వలిగొండ : మురుగు కాల్వను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి

ప్రవక్త మార్గం అనుసరణీయం

భువనగిరిటౌన్: ప్రపంచానికి మార్గ నిర్దేశం చేసిన మహ్మద్ ప్రవక్త మార్గం అనుసరణీయమని ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. ప్రవక్త జయంతిని పురస్కరించుకుని భువనగిరి పట్టణంలోని ముస్లింల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రవక్త జీవన విధానం ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు. ప్రతీవ్యక్తి జీవితంలో నిజాయితీ, పరమత సహనం, శాంతి మార్గంలో జీవించాలని ప్రవక్త సూచించారన్నారు.

క్రీడా పోటీలకు విద్యార్థుల ఎంపిక

చౌటుప్పల్ : మండల స్థాయి క్రీడలకు విద్యార్థుల ఎంపికను గురువారం మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. అందులో భాగంగా అండర్–14, అండర్–17 విభాగాలకు కబడ్డీ, వాలీబాల్, ఖో–ఖో పోటీలకు గాను ప్రభుత్వ, ప్రైవేటు, గురుకులాలు, ఎయిడెడ్‌కు చెందిన ప్రాథమిక, ఉన్నత పాఠశాలల నుంచి 400మంది విద్యార్థులు హాజరయ్యారు. ఆయా క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మండల స్థాయి టీంలకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భార్గవి, బిక్కు, లింగయ్య, భావన, కృష్ణయ్య, శ్రీదేవి, సునీత,శోభ, కవిత తదితరులు పాల్గొన్నారు.



తంగడపల్లి స్కూల్‌లో వాలీబాల్ ఆడుతున్న విద్యార్థులు

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పెద్దపీట



షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ అయిలయ్య చిత్రంలో ఎమ్మెల్యే, డీసీసీబీ చైర్మన్

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

మోత్కూరు : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పెద్ద పీట వేస్తోందని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. మోత్కూరు నాగార్జున రైతు సేవా సహకార సంఘం నిధులు రూ.65 లక్షల వ్యయంతో నిర్మించిన 500 మెట్రిక్ టన్నుల గోదాం షాపింగ్ కాంప్లెక్స్ నూతన భవన సముదాయాన్ని గురువారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌తో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రతి రైతుకు సహకార బ్యాంకు అండగా నిలబడాలని కోరారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే అర్హులైన ప్రతి రైతుకు రూ.2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ మాట్లాడుతూ బునాదిగాని కాల్వ నిర్మాణ పనులు అతిత్వరలో ప్రారంభమవుతాయని తెలిపారు. మోత్కూరు, గుండాల మండలాల మధ్య గల బిక్కేరుపై నూతన బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మోత్కూరు సహకార బ్యాంకు పనితీరు అభినందనీయమని, ఫర్నిచర్ కొనుగోలుకు రూ.3 లక్షలు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డీసీఓ ఎస్.శ్రీధర్, మోత్కూరు సీసీ బ్యాంకు మేనేజర్ బి.అమరేందర్ రెడ్డి, జిల్లా బ్యాంకు డైరెక్టర్లు జనగామ ఉపేందర్ రెడ్డి, గుడిపాటి సైదులు, మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత, మండల స్పెషల్ ఆఫీసర్ పి.యాదయ్య, మండల వ్యవసాయ అధికారి వి.కీర్తి, మార్కెట్ కార్యదర్శి ఉమామహేశ్వర్, సింగిల్‌విండో చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సుర్వంగ ప్రకాష్, వనం సురేందర్ డిమాండ్ చేశారు. గురువారం ఎన్‌పీఆర్‌డీ ఆధ్వర్యంలో రూరల్ ఎస్ఐ సంతోష్ కుమార్‌ను కలిసి వివరాలు సేకరించారు. కార్యక్రమంలో వికలాగుల హక్కుల జాతీయ వేదిక మహిళా కన్వీనర్ కొత్త లలిత, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లెపల్లి స్వామి, మండల నాయకులు శ్రీహరి, లక్ష్మయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్ పరామర్శ

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మాసాయిపేట గ్రామంలో అనారోగ్యంతో మృతిచెందిన కళ్లెం రాధమ్మ కుటుంబాన్ని విప్ అయిలయ్య గురువారం పరామర్శించారు. ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఆయన వెంట కళ్లెం జహంగీర్, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, కానుగు బాలరాజ్ గౌడ్, తదితరులున్నారు.

ఎమ్మెల్యేకు వినతి

వలిగొండ. : మండల కేంద్రంలో క్రీడాకారుల సౌకర్యార్థం మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని మన టీం యూత్ సభ్యులు గురువారం స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో గరిసె రవి, బత్తిని సైదులు, గంగాపురం సతీష్, దోగిపర్తి సంతోష్, బత్తిని వరుణ్, బల్లూరి నరేష్ రెడ్డి పాల్గొన్నారు.

క్రీడా దుస్తులు అందజేత

ఆలేరురూరల్ : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య ఆలేరు పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ డైరక్టర్ పత్తి వెంకటేష్, బీఆర్‌ఎస్ నాయకులు దయ్యాల సంపత్, వ్యాయమ ఉపాధ్యాయులు గాడసంతల మధుసుదన్, పూల నాగయ్య, భాస్కర్, సందీప్, శివ, రాము, శేఖర్, పాల్గొన్నారు.

డీఏ విడుదల చేయాలి

రాజాపేట: డీఏ వెంటనే విడుదల చేసి పెండింగ్ బిల్లులు చెల్లించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి కొమిరెల్లి భాస్కర్ రెడ్డి కోరారు. గురువారం మండల కేంద్రంలో టీపీయూఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విచ్చేసి మాట్లాడారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పీ సత్యానంద్, నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఏడీ వినతి

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని అంగడి ఆవరణలో నిర్మించిన ప్రాంతీయ పశు వైద్యశాల భవనం ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ గురువారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌కు వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ మోతిలాల్ వినతిపత్రం అందజేశారు. ప్రహరీ లేకపోవడంతో పశువుల క్యాంపు నిర్వహించడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని పాత బస్టాండ్ నుంచి అంగడిబజార్ వరకు నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణం పనులకు గురువారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత, మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్, వైస్ చైర్మన్ బి.వెంకటయ్య పాల్గొన్నారు.

వీఆర్‌ఏ వారసులకు ఉద్యోగాలు కల్పించాలి

మోత్కూరు : వీఆర్‌ఏ వారసులకు ఉద్యోగాలు కల్పించాలని కోరుతూ గురువారం మోత్కూరుకు విచ్చేసిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఎమ్మెల్యే మందుల సామేల్‌కు మోత్కూరు, ఆత్మకూరు(ఎం), గుండాల, అడ్డగూడూరు మండలాలకు చెందిన పూర్వ వీఆర్‌ఏలు వినతిపత్రం అందజేశారు. 55 సంవత్సరాలు దాటిన వీఆర్‌ఏ ఉద్యోగస్తుల కుటుంబాల్లో వారసులకు అవకాశం కల్పించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో పూర్వ వీఆర్‌ఏలు బోళ్ల సైదులు, వెంకటయ్య, బత్తిని వెంకటేష్, మేకల యాదగిరి తదితరులున్నారు.

విద్యార్థులకు పండ్లు పంపిణీ

గుండాల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఈటీగా పని చేస్తున్న రాచకత్తుల నర్సమ్మ జన్మదినం సందర్భంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనం సమయంలో అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మించాలని వినతి

మోత్కూరు : మోత్కూరు–గుండాల మండలాల మధ్య ఉన్న బిక్కేరు వాగుపై రెండు వరుసల బ్రిడ్జి నిర్మించాలని కోరుతూ బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో గురువారం మోత్కూరులో ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యుడు బీర్ల అయిలయ్యకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, నర్సింహ్మాచారి, పట్వారి అంజయ్య, ఎర్రబెల్లి మధు, దేవాన్‌జీ పాల్గొన్నారు.